# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 04 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 342 పేజీలు 08 వెల : 6/-


## 21 నుంచి పార్లమెంట్



- నెల రోజుల పాటు వర్షాకాల సమావేశాలు
- 19న అఖిలపక్ష సమావేశం
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13, 14 తేదీల్లో సమావేశాలు జరగవని కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల నేపథ్యంలో 19న అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్టు కేంద్రం వెల్లడించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు.

### కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

వాస్తవానికి ముందుగా పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 12తో ముగియనున్నట్టు పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టేందుకు భావిస్తోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రయివేటు సెక్టార్‌లో ప్రవేశాన్ని అనుమతించే చట్టాలతో పాటు అటామిక్ ఎనర్జీ చట్టం, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌లో సవరణలు చేయాలని యోచిస్తున్నట్టు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ప్రకటనను అమలు చేయడానికే ఈ వారం రోజుల వ్యవధిని పొడిగించినట్టు సమాచారం.

## అంతర్జాతీయ స్థాయిలో 'భారత్ ఫ్యూచర్ సిటీ'

**పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తాం**

**మలబార్ ఆభరణాల తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
తెలంగాణలో పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, వ్యాపారాలు లాభదాయకంగా కొనసాగేలా చూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చి, ప్రపంచ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన విధానాల్లో, ప్రోత్సాహకాల్లో మార్పు ఉండదని స్పష్టం చేశారు. వాటిని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహేశ్వరం పారిశ్రామిక పార్కులో ప్రముఖ ఆభరణాల తయారీ సంస్థ మలబార్ నిర్మించిన 'మలబార్ జెమ్స్ అండ్ జ్యూయలరీ' తయారీ కేంద్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు దేశంలో ఏ నగరం పోటీ కాదని, ప్రపంచ స్థాయి నగరాలతోనే పోటీ అని చెప్పారు. ఇందులో భాగంగానే మహేశ్వరంలో అంతర్జాతీయ స్థాయిలో 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నామన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తర్వాత ఇప్పుడు తమ ప్రభుత్వం నాలుగో నగరాన్ని నిర్మించి.. దేశానికి ఫ్యూచర్ సిటీని అందించే ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విజన్ 2047 ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్ పేరుతో దీన్ని డిసెంబరు 9న ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. చరిత్రలో గుర్తుండిపోయేలా మహేశ్వరం నియోజకవర్గంలో 35 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. బంగారం కొనేవాళ్లలో తెలుగు మహిళలదే అగ్రస్థానమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్రంపై నమ్మకం ఉంచి ఇక్కడ తయారీ యూనిట్ ప్రారంభించిన మలబార్ సంస్థకు అభినందనలు తెలిపారు. మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటుతో ఇక్కడ బంగారం, వజ్రాభరణాల రంగంలో నూతన శకం ప్రారంభమైందని అన్నారు. దేశంలో ఐటీ, ఫార్మా రంగంలో హైదరాబాద్ లెజెండ్‌గా ఉందని.. ఇపుడు గోల్డ్‌లో కూడా లెజెండ్‌గా మారనుందని చెప్పారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త పారిశ్రామిక విధానం-2025 రూపకల్పనకు శ్రీకారం చుట్టామని చెప్పారు. మిగతా 8లో..

## సింగరేణిలో మరింత విస్తృతంగా పచ్చదనం పెంపుదల

కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి




3లో..

## రోశయ్యకు అరుదైన గౌరవం

- ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నాం
- 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యదే జయంతి
- సందేశంలో సిఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన్ను స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రె స్ ప్రభుత్వంలో 16సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని కొనియాడారు. రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం అరుదైన గౌరవం ఆయనకు కల్పించిందని సిఎం పేర్కొన్నారు. రోశయ్య సుమారు 50 ఏళ్లు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నా వివాదరహితుడిగా పేరు పొందారని సిఎం అన్నారు. సమైక్య ఎపికి ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారని ఆయన తెలిపారు.

## కెసిఆర్‌కు అస్వస్థత

**యశోద ఆసుపత్రిలో కెసిఆర్‌కు వైద్య పరీక్షలు**

**కెసిఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉంది: యశోద వైద్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు గురువారం సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల కోసం తన సతీమణి శోభ, కుమారుడు కెటిఆర్‌తో కలిసి కెసిఆర్ యశోద ఆసుపత్రికి వెళ్లారు. బిఆర్‌ఎస్ పార్టీ నేతలు హరీశ్‌రావు, జోగినపల్లి సంతోష్ కుమార్ కూడా ఆసుపత్రికి వెళ్లారు. కెసిఆర్‌కు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇది కేవలం రెగ్యులర్ హెల్త్ చెకప్‌లో భాగమేనని తెలిపారు. కాగా, కొద్ది రోజుల క్రితం జనరల్ హెల్త్ చెకప్‌లో భాగంగానే కెసిఆర్ గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రికి వెళ్లిన విషయం తెలిసిందే. నిలకడగా కెసిఆర్ ఆరోగ్యం: హెల్త్ బులిటెన్‌లో వైద్యులు యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెసిఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

- ప్రమోషన్ గరిష్ట వయసు 45 నుంచి 50 ఏళ్లకు పెంపు
- సంబంధిత ఫైలుపై సంతకం చేసిన మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



అంగన్‌వాడీ హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి పొందే గరిష్ట వయోపరిమితి నీ 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సంబంధిత ఫైలుపై గురువారం సంతకం చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 45 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు గల సుమారు 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లకు టీచర్లుగా పదోన్నతి పొందే అవకాశం ఏర్పడనుంది. గతంలో 45 ఏళు దాటిన తర్వాత ప్రమోషన్ కోసం అవకాశాలు లేకపోయినా, ఇప్పుడు వారికీ మళ్ళీ అవకాశం లభించనుంది. గరిష్ట వయో పరిమితిని పెంచాలని అంగన్వాడి హెల్పర్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అర్హతలు ఉన్న 50 ఏళ్ల లోపు హెల్పర్లకు టీచర్ పదోన్నతి ఇవ్వడంలో ఎలాంటి అడ్డంకులు లేవని అధికారులు నివేదిక సమర్పించారు. ఇటీవలే అంగన్వాడీ టీచర్ల రిటైర్మెంట్ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచిన నేపథ్యంలో 50 ఏళ్ల వయసులో టీచర్ గా పదోన్నతి పొందే హెల్పర్లు ఇంకా 15 ఏళ్లు విధులు నిర్వర్తించవచ్చని సూచించారు. 45 సంవత్సరాల వయస్సు దాటిన అర్హులైన హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు స్పష్టం చేయడంతో ఫైలుపై మంత్రి సీతక్క సంతకం మిగతా 8లో..

## కెసిఆర్ అసెంబ్లీకి రావాలి

- అన్ని అంశాలపై చర్చలు జరుపుతాం
- ప్రతిపక్షనేతగా ఆయన ఇచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తాం
- కెటిఆర్‌తో మాకు సంబంధం లేదు.. హరీశ్‌రావు ఎవరో నాకు తెలియదు
- హ్యామ్‌రోడ్ల నిర్మాణానికి త్వరలోనే టెండర్లు రూ.350కోట్లతో అప్రోచ్
- రోడ్లు మూడేళ్లలో ఆర్ఆర్ఆర్ పూర్తి రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కెసిఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన వస్తే అన్ని అంశాలపై చర్చ జరుపుతామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హరీష్ రా వు, కెటిఆర్‌తో తమకు సంబంధం లేదని వాళ్లు లెక్కలోకి రారని, కెసిఆర్‌తోనే తమకు లెక్క అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అ న్నారు. కెసిఆర్, తాము ఉద్యమంలో పనిచేశామని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన అన్నారు. హరీష్ రావు ఉత్తి ఎమ్మెల్యే మాత్రమే అని, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదని కోమటిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష నేతగా కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి తమ తప్పు, ఒప్పులను చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశా రు. కెసిఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తామని, తప్పులను చూపిస్తే సరిదిద్దుకుంటామని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్‌తోనే తమకు లెక్క అని హరీష్ రావు ఎవరో తనకు తెలియదని మిగతా 8లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
04-07-2025
2

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలన...

### శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూమిలో 2 మెగావాట్ల ప్రాజెక్ట్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి చెందిన భూమిలో 2మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అధికారులు పరిశీలన చేపట్టారు.సుమారు రూ. 6కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్‌కు కేటాయించిన స్థలాన్ని రెడ్కో, డీఆర్డీఏ అధికారులు, దేవాదాయ శాఖ ఆలయ కార్యనిర్వహణాధికారి వేణు సందర్శించారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ పరిశీలనలో రెడ్కో సంస్థ అధికారులు,అదనపు డీఆర్డీఏ మధుసూదన్, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ పాల్గొన్నారు.లైన్ డిపార్ట్‌మెంట్ ఎలక్ట్రిసిటీ, రెడ్కో సంస్థ ప్రతినిధులు సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేటాయించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సోలార్ ప్లాంట్‌ను మహిళా సంఘాల ద్వారా కేటాయించిన ఆలయ భూమిలో ఏర్పాటు చేయనున్నారు.ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో ఆలయానికి స్థిరమైన ఆదాయం లభిస్తుందని,అలాగే స్థానిక ప్రాంత విద్యుత్ అవసరాలు తీరుతాయని అధికారులు తెలిపారు. అంతేకాకుండా,ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో వేణు, ఏపీఎం గంగారాం, సీసీ, వీవోలతో పాటు జానకంపేట్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 'సే నో టు డ్రగ్స్-ఎస్ టు లైఫ్' స్టిక్కర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మత్తుపదార్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్యానర్ తో పాటు "సే నో టు డ్రగ్స్ - ఎస్ టు లైఫ్" స్టిక్కర్లను జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ప్రజలెవరూ మత్తుకు బానిస కాకుండా లయన్స్ ఇంటర్నేషనల్ చేపడుతున్న సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. తమ శాఖ ద్వారా లయన్స్ చేపడుతున్న మత్తుపదార్థాల వ్యతిరేక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని మల్లారెడ్డి చెప్పారు. ఈకార్యక్రమంలో లయన్స్ జిల్లా డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల చైర్మన్ జిల్కర విజయానంద్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, పి. రాఘవేందర్, సహాయ కార్యదర్శిజమాల్పూర్ రాజశేఖర్, రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవసరానికి మించి అమ్మకూడదు..

### మోతాదుకు మించి వాడకూడదు..




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలంలోని ప్రయివేట్ పెర్టి లేజర్ షాప్స్, సహాకార సంఘాలను, మాక్లూర్ మండల వ్యవసాయ అధికారిని పద్మ గురువా రం తనికిచేశారు. ఈ సందర్భంగా యూరియా అమ్మకాల పట్టికను తనికి చేసి, వ్యవసాయ దారులకు అవసరానికి మించి అమ్మకాలు జరుపకూడదని, వ్యవసాయ మందుల దుఖాను దారులకు, సొసైటీ సిబ్బందికి, తెలియజేశారు. అలాగే కర్షకులకు మొతాదుకు మించి యూరి యా వాడకూడదని, అలాకాకుండా ఎక్కువ మోతాదులో వాడితే చీడపురుకులు పంటను ఆశించి,దిగుబడి తగ్గి నష్టపోతారని తెలిజేశారు. ఎకరానికీ వరి పంట చేతికందేవరకు 2.1/2 (రెండున్నర )బస్తాలు ఎకరానికి సరిపోతాయని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం టిపిసిసిని కలిసిన పూలే అంబేడ్కర్ నగర్ ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డివిజన్ నెంబర్ 17లో గల సర్వే నెంబర్ 168 లోని పూలే అంబేడ్కర్ నగర్ కాలనీలో గత రెండు నెలలుగా రేకుల షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేద బిసి, ఎస్సీ, ఎస్టీ 80 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ హైదరాబాద్ లో ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్



మాట్లాడుతూ ఇప్పటికే పూలే అంబేడ్కర్ నగర్ కాలనీకి చెందిన పేదల తోపాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ నగర్ కాలనీ నాయకులు మేకల స్వామి, చంద్రా గౌడ్, కిషోర్, ఆశా బాయి, స్వాతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## లంబాడీల హక్కుల కోసం ఈ ప్రభుత్వాలపై పోరాడుదాం

- రాష్ట్రంలో అత్యధిక జనాభా లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి
- గిరిజన హక్కులకై కదం తొక్కిన లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్)
- వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఎల్ హెచ్‌పిఎస్ 29 ఆవిర్భావ సభ
- పెద్ద ఎత్తున కదిలి వచ్చి సభను విజయవంతం చేసిన లంబాడి ప్రజలు.




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్

లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ (సంగారభేరి) 28వ వార్షికోత్సవ సభ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క సభకు ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ అధ్యక్షతన మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ మాట్లాడుతూ....... రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గోరుబోలి భాషలో అధికారికంగా గుర్తించి ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఎల్ హెచ్ పి ఎస్ అవిశ్రాంతంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ఎస్టీల రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 7% శాతం నుండి 14% శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు సాగు చేసుకుంటున్నా భూములకు ప్రతి గిరిజన రైతుకి పోడు పట్టాలు ఇవ్వాలని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐటిడిఏను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిందని, ఆ హామీని తక్షణమే అమలు చేయాలని అన్నారు. నూతన గ్రామ పంచాయతీలకు రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు విద్యార్థులకు స్కూల్లో రానీయకపోవడం, హాలో ఎల్ హెచ్ పి ఎస్ పోరాటం చేసిన రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మల్లించకుండా, గిరిజనుల అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనా లు, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్, గూగుల్ వెంకట్ నాయక్, భూక్య రామ్మూర్తి నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు బోడ చందులాల్, మూడ్ రవి నాయక్, అజ్మీర శ్రీనివాస్ నాయక్, భూక్య రమేష్, అజ్మీర వెంకన్న, భాను పవన్, తేజావత్ మంగీలాల్, లావు డియా ఉదయ్, విజయ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి

### బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేర్ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరికీ దమాష ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయని, ఎస్సీ, ఎస్టీ లకు, అదే విధంగా అగ్రకుల నిరుపేదలకు కూడా వాళ్లెంతో వాళ్లకు అంత వాటా ఇచ్చి రిజర్వేషన్ ఇస్తున్నారు కానీ అన్ని రంగాల్లో మాత్రం బీసీలకే అన్యాయం జరుగుతుందన్నారు. 56% ఉన్న బీసీలకు ఇంకా 27% రిజర్వేషన్లనే కొనసాగించడం అన్యాయం అన్నారు. మొన్న తెలంగాణ ప్రభుత్వం కులగణన చేయడాన్ని స్వాగతించామని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా కులగణన చేస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏదయితే 42% రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని నిర్ణయించిందో దానిని వెంటనే కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టి వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ఈ వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ రిజర్వేషన్లు రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా ఉండాలన్నారు. 130 కులాల బీసీల్లో ఇంకా నిరుపేద రేఖకు కింద దాదాపు వంద కులాలు ఉన్నాయని, వారు అభివృద్ధి చెందాలంటే ఏదైతే రాష్ట్రప్రభుత్వం 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందో దానిని కేంద్రం కూడా వెంటనే బిల్ పాస్ చేసినప్పుడే



బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు ఇవ్వాలనుకున్న రుణాలను కూడా తొందరగా ఇవ్వాలని, అందులో కూడా బీసీలకు 42 శాతం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంక్షేమ సంఘం సభ్యులు కొయ్యాడ శంకర్, విజయ్, బసవ సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తా

### క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అండగా ఉంటా

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హామీ

### జాతీయస్థాయి టైక్వాండో మెడలిస్టులను అభినందించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హామీ ఇచ్చారు. టైక్వాండో ఫెడరేషన్ అఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 8వ ఓపెన్ నేషనల్స్ ఛాంపియన్షిప్ లో జిల్లాకు మెడల్స్ సాధించిన టైక్వాండో అసోసియేషన్ కు చెందిన 38 క్రీడాకాలను అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ మెడల్స్ సత్కారించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి లో 24 గోల్డ్ మెడల్స్, 11 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ సాధించడం ఇందూర్ జిల్లాకే గర్వకారణం అన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఇందూర్ క్రీడాకారులు తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. క్రీడాకారులు క్రీడలతో పాటు విద్యలో కూడా ఉత్తీర్ణత సాధించాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతామని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించేలా వారికీ అండగా ఉంటానని, త్వరలో మన జిల్లాలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే క్రీడాకారులను తయారు చేసి ఇందూర్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న టైక్వాండో మాస్టార్ ను మనోజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలి

### పిడిఎస్యు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కి పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ., కబ్జా చేస్తూ అధికారుల ఆదేశాలను పదే పదే దిక్కరిస్తూ చేస్తున్న నిర్మాణాన్ని తక్షణమే ఆపి వేయించాలని, అధికారులను తప్పుదోవ పట్టించి తీసుకున్న అనుమతిని రద్దు చేయాలని కోరారు. 1వ డివిజన్ పరిధిలోని కాలూరు జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారని, ఈ కబ్జాల నుంచి స్కూలు స్థలాన్ని కాపాడాలని స్కూల్ పూర్వ విద్యార్థులు, గ్రామ అభివృద్ధి కమిటీ, మేము విద్యార్థి సంఘంగా మీకు, ఎమ్మెల్యేకు, మున్సిపల్ కమిషనర్ కు గతంలోనే ఫిర్యాదు చేశామన్నారు. కానీ కాలూర్ గ్రామానికి చెందిన ముస్కె సంతోష్ అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, జెడ్.పి.హెచ్.ఎస్. స్కూలుకు సంబంధించిన సుమారు 20 గజాల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తూ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే మున్సిపల్ అధికారులు స్పందించి నిర్మాణ పనులను ఆపివేయించారని తెలిపారు. నాలుగు నెలల తర్వాత గత నెలలో మళ్లీ పనులు ప్రారంభిస్తే మళ్లీ ఫిర్యాదు చేసయగా అధికారులు అనుమతిచ్చారని తెలిసిందన్నారు. స్కూలు స్థలం కబ్జా జరుగుతుంటే ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించగా అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతి పొందారని, వెంటనే పనులు ఆపివేయిస్తామని ఆరోజు పనులు ఆపివేయించారన్నారు. తాజాగా మళ్లీ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారని వివరించారు. ఈ విషయమై ప్రభుత్వ స్కూలు స్థలాన్ని కబ్జాకు వదిలి నిర్మించిన ప్రహరీని చూయించి, స్కూలు స్థలాన్ని తన స్థలంగా చూయించి ముస్కె సంతోష్ అనుమతి పొందాడనీ స్పష్టమవుతున్నదన్నారు. ఈ విధంగా అధికారులకు తెలిపినప్పుడల్లా ఆపివేయడం మరల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంత నిర్లక్ష్యమైన వైఖరి జిల్లా అధికారులకు ప్రభుత్వ స్థలం మీద ఉండడం బాధాకరమన్నారు. తక్షణమే ఇంటి నిర్మాణా అనుమతిని రద్దు చేయాలని, ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపి వేయించి, ప్రభుత్వ స్కూల్ స్థలాన్ని కాపాడాలని కోరునారు. లేని పక్షంలో విద్యార్థులతో స్కూలు స్థలం కాపాడుట కోసం విద్యార్థి ఉద్యమాలు చేస్తామని జిల్లా అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, సృజన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
04-07-2025


# జాతీయ, రాష్ట్ర స్థాయిలో కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలి

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని, ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున, రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ రెండవ రోజు పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీం పనితీరును ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. మొదటగా సిపి పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా ప్రదర్శించారు. బాంబు డిస్పోజల్ ముఖ్య మైన ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ తో భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని, అనుమానస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప వస్తువులను ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని బీడీ టీమ్ సిబ్బంది ప్రదర్శించారు. ఈసందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పోలీసు అధికారులు, సిబ్బందిలో సామర్థ్యం, ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకమని తెలిపారు. కాళేశ్వరం జోన్ స్థాయి డ్యూటీ మీట్ లో 91 మంది అధికారులు, సిబ్బంది కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో, వీడియో గ్రఫీ విభాగాల్లో పాల్గొని, వారు కనబరిచిన తమ ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూలై 9సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## బీడీ కార్మికులకు టీయూసీఐ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీయూసీఐ రాష్ట్ర కమిటీ నాయకులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు.గురువారం ఎడపల్లి మండలం, జానకంపేట్ గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూలై 9 సమ్మెకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ...కార్మికుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరూ తమ హక్కుల సాధన కోసం జూలై 9న జరిగే ఈసమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనాలని బి. మల్లేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఒడ్డెమ్మ, బుజ్జక్క, లక్ష్మి, ఎం. సావిత్రి, మణమ్మ, గంగామణి, సుజాత, గోదావరి, రాధా, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# మహిళ రైతులకు వరి విత్తనాల చిరు సంచుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని పులిమడుగు గ్రామంలో గురువారం జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం - 2025 లో భాగంగా వాన కాలానికి సంబంధించిన వరి కేఎన్ఎం 7715, కేఎన్ఎం 12510 అను రెండు రకాల వరి విత్తనాల చిరు సంచులను 100 శాతం సబ్సిడీపై చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్ గ్రామానికి చెందిన మహిళ రైతులుగ్రామానికి చెందిన భుక్య అలివేణి, కున్సోతు సత్యవ్వ లకు అందజేశారు. ఈ సందర్భంగా బానోతు ప్రసాద్ మాట్లాడుతూ, ఒక్కో సంచి ఐదు కిలోల బరువు ఉండి, దాదాపు పది గుంటలలు నాటు వేయడానికి సరిపోతుందని తెలిపారు. ఈ విత్తనాలను ప్రత్యేకంగా నారు పోసి, మండల వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ, ప్రత్యేక యాజమాన్య పద్ధతులను పాటిస్తూ, సాగు చేయాలని సూచించారు. దీంతో పనితీరును నివేదించి, మిగతా రైతులకు సైతం ఈ వరి విత్తనాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చిరు సంచులను సరైన యాజమాన్య పద్ధతులను పాటించి, సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు, ముత్యం తిరుపతి, రైతులు నీలయ్య, కిషన్, రాజవ్వ లు పాల్గొన్నారు.

# సింగరేణిలో మరింత విస్తృతంగా పచ్చదనం పెంపుదల

## సింగరేణి, కన్హా ఆశ్రమంతో అవగాహన ఒప్పందం

## పచ్చదనంతో పాటు స్థానికుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

## కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి గనుల ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా, పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం)తో సింగరేణి సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం హైదరాబాద్ కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి నుండి సంస్థ సిఎండి ఎన్ బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ ఒప్పంద పంత్రాలపై సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా సైతం హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం, పెంచడంతో పాటు ఏకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మీద, ఖాళీ ప్రదేశాలలో, బొగ్గు రవాణా బెల్టులకు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు. ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను సైతం భాగస్వాములను చేస్తూ, వారి అవసరాలకు, ఉపాధి కల్పనకు సైతం హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది. ఈసందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ, పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి, వాటిని వనాలుగా పెంచుతోంది. కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. కన్హా ఆశ్రమం నిర్వాహకులు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని, ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత, సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ కార్యదర్శి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర సింగ్ బ్రార్, సింగరేణి డైరెక్టర్ (పా) గౌతం పొట్రు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మెకానిక్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గురువారం ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని పట్టణ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి, అనంతరం మిఠాయిలు పంచిపెట్టి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ అధ్యక్షుడు చిరుత మల్లేష్ ఆయన మాట్లాడుతూ, వాహనాలు, యంత్రాలు ఇతర సాంకేతిక పరికరాలను సరిచేయడంలో, నిర్వహించడంలో నైపుణ్యం కలిగిన మెకానిక్ ల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించి, మెకానిక్ దినోత్సవాన్ని ప్రతి యేటా ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనాలు, యంత్రాలు సజావుగా పనిచేయడానికి మెకానిక్ ల కృషి ఎంతగానో ఉందన్నారు. మెకానిక్ దినోత్సవం సాంకేతిక పరిజ్ఞానం, మెకానికల్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని,సమాజానికి సేవనందించే మెకానిక్ జీవితాలను సులభతరం చేస్తాయన్నారు. మెకానిక్ కృషి లేకుండా వాహనాలను, ఇతర యంత్రాలను సరిగ్గా ఉపయోగించలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ముత్యం పల్లి భాస్కర్, నాయకులు మర్రి రాము, మెరుగు కిషన్, కస్తూరి సత్యం, కుమార్, ఓ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్, సురేష్, మున్నా, ఓదెలు, శ్రీను, జగదీష్, శంకర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## సాంఘీక సంక్షేమ శాఖ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్

## సంక్షేమ వసతి గృహాల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సాంఘీక సంక్షేమ శాఖ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని పాత బస్టాండ్ లో గల సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాన్ని, భాగ్యనగర్ కాలనీలో గల సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాన్ని, శ్రీపతి నగర్ లో గల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రికార్డులను, విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ, సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్ ల దేనని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వంట గది, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని సూచించారు. నిత్యం విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఓ రవీందర్, వార్డెన్ లు తిరుమల, కిషోర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# చిన్న తరహా నీటి వనరుల గణనపై అధికారులకు శిక్షణ

## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి పూర్ణచంద్రరావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మండల ప్రణాళిక, గణాంక అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం మండల ప్రణాళిక, గణాంక అధికారులకు ఏర్పాటు చేసిన నీటి వనరుల గణనపై శిక్షణ కార్యక్రమానికి భూగర్భ జలశాఖ, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా ఉద్యానవన-పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మొబైల్ యాప్ తో గణన చేసే విధానంపై అధికారులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని నీటి వనరులను గ్రామాల వారిగా, వనరుల వారిగా గణన చేసేందుకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ఉప గణాంక అధికారి తో శిక్షణ అందించడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి, డివిజనల్ ఉప గణాంక అధికారి, కార్యాలయ ఉప గణాంక అధికారి, మండల ప్రణాళిక, గణాంక అధికారులు పాల్గొన్నారు.



# బ్లూ డాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు డ్యూయల్ డెస్క్‌లు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థులకు అభ్యాసంలో సౌకర్యం కల్పించాలని బ్లూ డాన్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఒర్రెగడ్డ ప్రభుత్వ పాఠశాలకు 50 డ్యూయల్ డెస్క్‌లు అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడంలో ఎంతో సహాయపడతాయని, బ్లూ డాన్ సంస్థ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని చూపిన సేవా దృక్పథం అభినందనీయమని తెలిపారు. బ్లూ డాన్ ప్రతినిధులు విదుమౌళి, శ్రీకాంత్ లు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అందించాలనే సంకల్పంతో ఈ డెస్క్‌లను అందించామని, ఇది తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మండల విద్యాశాఖాధికారి దత్తు మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ పద్మజ, సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని అందుగులపేట ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు ధార రవి సాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ హాజరై, విద్యార్థులకు పెన్నులు, బ్యాగులు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా బిజెపి పని చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. విద్యార్థుల అవసరాలపై స్పందించే విధంగా రవి సాగర్ వంటి యువ నాయకులు ముందుకు వచ్చి విద్యా సామగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల, విద్యార్థుల సంబంధిత ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అందుగుల శ్రీనివాస్, చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, మండల అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్, మండల ఇంచార్జ్ దేవరనేని సంజీవరావు, పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, నాయకులు సంతు రామ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (04-07-2025)1_times of varha main (13-2).qxd 7/4/2025 9:36 AM Page 4



# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్ర శాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం, అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శివ్వారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసిఎంఎస్ ఫార్మర్ సర్వీస్ కేంద్రాన్ని సందర్శించి ఎరువులు, విత్తనాల స్టాకు నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం గంగిపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టులో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి, రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించని పక్షంలో తిరుగుబాటు తప్పదు

**పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్**

**రెండవ రోజు డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ విజయవంతం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించని పక్షంలో విద్యార్థుల నుంచి తిరుగుబాటు తప్పదని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు 7500 కోట్లు విడుదల చేయాలని పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. రెండో రోజు డిగ్రీ పీజీ కళాశాలల బంద్ లో భాగంగా డిచ్ పల్లి మండలంలో విద్యార్థులతో ర్యాలీ, తెలంగాణ యూనివర్సిటీలో క్లాసులు బహిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేయకపోవటం వలన విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాలలలో ఇవ్వటం లేదని, ఉన్నత చదువులకు పేద మధ్య తరగతి విద్యార్థులు దూరం అవుతున్నారని, రియంబర్స్మెంట్ పథకన్నీ ఎత్తివేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. యూనివర్సిటీలో విద్యార్థులకు మెస్ బకాయిలు, పూర్తి స్థాయిలో కోర్స్ ఫీజు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్, నిఖిల్, హుస్సేన్, సాయికిరణ్, సాయి. దుర్గాప్రసాద్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలును పరామర్శించిన బిజెపి నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఇటీవల అనారోగ్యానికి గురైన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ను గురువారం ఆయన నివాసంలో బిజెపి నాయకులు పరామర్శించి, ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే ఓదెలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఓదెలు ను పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, నాయకులు అందుగుల శ్రీనివాస్, డివి దీక్షితులు, దేవరనేని సంజీవరావు, సప్పిడి నరేష్, గిర్నాటి జనార్ధన్, ధార రవి సాగర్, శనిగారపు శ్రీనివాస్, సంతోష్, సత్యంబాబు లు కలరు.

# ఎన్నికలు నాయకత్వ లక్షణాలు పెంచి బాధ్యత గల పౌరునిగా ఎదగాలనే లక్ష్యాన్ని నూరిపోస్తాయి

**ఎన్జీఎస్ చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్**

**నవ్యభారతి గ్లోబల్ లో స్టూడెంట్ పార్లమెంటరీ ఎన్నికలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం




పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించడంతో వారిలో నాయకత్వ లక్షణాలు పెంచి బాధ్యత గల పౌరునిగా ఎదగాలనే లక్ష్యాన్ని నూరిపోస్తాయని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్ అన్నారు.నిజామాబాద్ నగరం లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో స్టూడెంట్ పార్లమెంటరీ ఎలక్షన్స్ ఘనంగా ప్రజాస్వామ్య విలువలతో నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, ఎకో హెల్త్ కల్చరల్ పదవుల కోసం మొత్తం 14 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. తమ సామర్థ్యాన్ని, నాయకత్వ గుణాలను ప్రదర్శించేందుకు విద్యార్థులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, కరస్పాండెంట్ కే. శ్రీదేవి మాట్లాడుతూ.. ఇలాంటి ఎన్నికలు విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు పెంచి బాధ్యత గల పౌరునిగా ఎదగాలనే లక్ష్యాన్ని నూరిపోస్తాయని అన్నారు. అయితే భవిష్యత్తులో దేశానికి మంచి నాయకులు సిద్ధమవుతారనే నమ్మకం వారి ఉత్సాహంలో కలుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు పూర్తి పారదర్శకంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ మంచి భాగస్వామ్యాన్ని చూపించారు. త్వరలో ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. అనంతరం తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆంథోనీ, హెచ్ఆర్ టి. లత, ఐటి వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఎలక్షన్ కమిషనర్లుగా కె. జానకి, కర్నె ప్రతిమ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొనారు.




# క్రీడా జర్నలిస్టు అజ్మత్ ఖాన్‌కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ క్రీడా జర్నలిస్టు అజ్మత్ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజ్మత్ ఖాన్ క్రీడలపై చూపిన అభిరుచి, అంకితభావం అత్యంత ప్రశంసనీయమన్నారు. ఆయన జర్నలిజం ద్వారా ఎంతో మంది క్రీడాకారులకు గుర్తింపు లభించిందని, ఇలాంటి వ్యక్తుల సేవలకు మరింత గుర్తింపు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పవన్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, టీజీ పేట గోపిరెడ్డి, రాజేందర్, సాయిలు, ప్రశాంత్, ఫరూక్, వినోద్ నాయక్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డి లో కుక్కల స్వైర విహారం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో వీధుల్లో జన వాసల మధ్య విచ్చలవిడిగా తిరగడంతో పలువురు కుక్కల కాటుగురి అవుతున్నారు. కుక్కల బెడద లేకుండా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.





# సెప్టెంబర్ 30 వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేత

**కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్ శాంతారామ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జాతీయ పులుల సంరక్షణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంతో పాటు పులుల సంరక్షణ దిశగా సెప్టెంబర్ 30 వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేయడం జరుగుతుందని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్ శాంతారామ్ గురువారం ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో పులుల ఆవాసాలు, పర్యావరణ వ్యవస్థ, భద్రతా సమస్యలు, పునరుత్పత్తి, వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా మూసి వేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో ఏర్పడే ఇబ్బందులు, వరద ప్రభావం కారణంగా పర్యాటకులు, అటవీ సిబ్బందికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పులులు సహా అనేక వన్యప్రాణుల జాతుల సంతానోత్పత్తికి వర్షాకాలం ముఖ్యమైనదని, కోర్ జోన్ మూసివేత కారణంగా వన్యప్రాణులు పునరుత్పత్తికి, పిల్లలను పోషించుకోవడానికి వీలు ఉంటుందన్నారు. ఇదే సమయంలో దెబ్బతిన్న మౌళిక సదుపాయాలను మరమ్మత్తు చేయడానికి, రాబోయే పర్యాటక కాలానికి సిద్ధం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, వన్యప్రాణుల ప్రేమికులు, పర్యాటకులు వన్యప్రాణుల సంరక్షణ కొరకు చేపట్టిన మూసివేతకు సహకరించాలని కోరారు.

# 'మహాదేవుని గుట్ట' యాజమాన్యంపై తహసీల్దార్ రేణుక చౌహాన్ వినతి



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలములోని మహాదేవ్ పల్లి గ్రామస్తులు తమ గ్రామ సమీపంలోని "మహాదేవుని గుట్ట"ను అధికారికంగా మహాదేవ్ పల్లి గ్రామానికి చెందినదిగా ప్రకటించాలని మహాదేవ్ పల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై వారు గాంధారి మండల తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం..ఈ గుట్ట యాజమాన్యంపై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ వివాదాన్ని పరిష్కరించి, గుట్ట మహాదేవ్ పల్లి గ్రామానికే చెందుతుందని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని వారు రెవెన్యూ అధికారులను కోరారు. శాశ్వత పరిష్కారం కోసం వారు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ పల్లి గ్రామస్తులు, నాయకులు, ప్రజ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల లబ్దిదారులకు రేషన్ కార్డులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన లబ్దిదారులకు మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి, నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్దిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నివాసాలకు అందుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించాలని, వాటర్ ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పున:రుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సదానందం, మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
04-07-2025



# అత్తను హత్య చేసిన అల్లుడు..

**జొన్న డబ్బుల గొడవ.. కత్తితో దారుణం**







టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

కామారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పంట డబ్బుల విషయంలో జరిగిన గొడవ చివరకు హత్యకు దారితీసింది. బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం ఈ ఘటన జరిగింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జిన్నా లక్ష్మీ (43)కు, ఆమె అల్లుడు భాగరాజుకి జొన్న పంటకు వచ్చిన డబ్బులపై వాగ్వాదం జరిగింది. ఉదయం జరిగిన గొడవ తర్వాత మధ్యాహ్నం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండి ఇంటికి తిరిగొస్తున్న జిన్నా లక్ష్మీపై భాగరాజు పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేశాడు. సంఘటనను గమనించిన గ్రామస్తులు ఘటనాస్థలానికి చేరుకునేలోపే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మృతదేహాన్ని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగుతోంది.

## తిప్పాపూర్‌లో ట్రాక్టర్ కేజీవిల్‌తో రోడ్డుపై నడపద్దని వీడిసి తీర్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో నూతనంగా వేసిన బీటీ రోడ్డుపై ట్రాక్టర్ కేజీవీల్ తో వాహనాలను నడప రాదని ప్రభుత్వం కోట్ల రూపా యలతో రోడ్డు వేస్తుంటే... పట్టీలు లేని కేజీవిల్‌తో వాహనాలు నడిపిన ట్రాక్టర్ యజమానులకు ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించి. గ్రామంలో వీడిసి సమా వేశం ఏర్పాటు చేసుకొని రోడ్డుపై కేజీవిల్ వాహనాలు పట్టిల్లేకుండా నడపమని తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మానానికి విరుద్ధంగా ఎవరైనా నడిపినచో 25000 జరిమానా. తీర్మానికి విరుద్ధంగా నడిపిన వారి ఆచూకీ తెలిపిన వారికి 2000 బహుమానం అందజే యబడును. తిప్పాపూర్ గ్రామ విడిసి ఐక్య నిర్ణయం చేయడమైనది.



# శివారు ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం





**మానసిక ఆరోగ్య సమస్యల కోసం 14416 టోల్-ఫ్రీ నంబర్ ను సంప్రదించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గూపన్పల్లి శివారు ప్రాంతంలో ఉన్న గుడిసె వాసులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ఆదేశాల మేరకు చంద్రశేఖర్ కాలనీ పిహెచ్సి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్య సమస్యలు, అధిక ప్రమాదం గల జనాభాకు ఆరోగ్య సంరక్షణ అవసరమనే నేపథ్యంలో చంద్రశేఖర్ కాలనీ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్. ఎస్. శిఖర సిబ్బందితో కలిసి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత అవుట్‌పేషంట్ కన్సల్టేషన్, ల్యాబ్ సేవలు, మందుల పంపిణీ, అవసరమైతే రిఫరల్ వంటి సేవలు అందించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా లార్వా ఉన్న కంటైనర్ల తొలగింపు, శుభ్రత, చేతులు శుభ్రపరచుకునే పద్ధతులు వివరించారు. తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించే విధంగా ప్రోత్సహించారు. అంతేకాకుండా మత్తు పదార్థాలవల్ల కలిగే వ్యసనం, నివారణ, సమతుల్య మానసిక ఆరోగ్య అవసరం గురించి అవగాహన కల్పించారు. మానసిక ఆరోగ్య సమస్యల కోసం 14416 టోల్-ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అన్ని ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలనే సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుకారాం రాథోడ్ (డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్), డాక్టర్ అంజన (డిప్యూటీ డి ఎం హెచ్ ఓ), డాక్టర్ రవితేజ (డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ఆఫీసర్), డాక్టర్ ఎస్. ఎస్. శిఖర (మెడికల్ ఆఫీసర్ యూపీహెచ్ సి, చంద్రశేఖర్ కాలనీ ), హెచ్ ఈ ఓ, సూపర్వైసర్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి హేమీమా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ టీబీ , ఎయిడ్స్, షుగర్, వ్యాధితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ వెల్త్ సూపర్వైజర్ సువర్ణ, హెల్త్ అసిస్టెంట్ ( ఎఫ్) హేమలత, స్వరూప, ఆశా కార్యకర్తలు ఈశ్వర్, మౌనిక, ఎల్లవ్వ, ఏ.లక్ష్మి, వి. లక్ష్మి, ఎన్ కళావతి, టీవీ సూపర్వైజర్ శ్యాం కుమార్, కౌన్సిలర్ అనిల్, ఎల్ టి శృతి, నవీన్, లావణ్య , గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.



## మానవతాన్ని చాటుకున్న కామారెడ్డి ఆర్టీసీ కండక్టర్...

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/భిక్కనూర్



కామారెడ్డి జూలై 3 ఆర్టీసీ కండక్టర్ సీతారాములు మానవత్వాన్ని చాటుకున్నారు పూర్తి వివరా లు ఇలా ఉన్నాయి. కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు జూబ్లీ బస్ స్టేషన్ కు వెళ్ళింది . అక్కడ పెద్ద ఎత్తున ప్రయాణికులు ఎక్కారు. బస్సులో ఒక సెల్ ఫోన్ కింద పడిపోవడంతో ప్రయాణికులు కండక్టర్ సీతారాములకు అప్పగించారు. ఇట్టి విషయాన్ని బస్సులో ఉన్న ప్రయాణికులకు ఆయన తెలియజేసిన ఎవరు సమాధానం చెప్పలేదు. దీంతో సెల్ఫోన్ కండక్టర్ వద్దనే ఉంచుకున్నారు. బస్సు మేడ్చల్ ప్రాంతానికి రాగానే ఒక మహిళ లేచి తన ఫోను కనిపించడం లేదని అరిచింది. దీంతో కండక్టర్ ఆమెను పిలిచి సెల్ ఫోన్ తన వద్ద ఉందని చెప్పి ఆమెకు సెల్ ఫోన్ అప్పగించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో ప్రయాణికులు ఆయనను అభినందించారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు..

**తహసీల్దార్ రేణుక చౌహాన్**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి




గాంధారి మండలంలోని మాధవ్‌పల్లి మహాదేవుని గుట్ట వద్ద ప్రభుత్వ భూముల ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టామన్నారు. దీనిలో భాగంగా మండల గిర్దావర్, మండల సర్వేయర్‌ను పంపి క్షేత్రస్థాయి పరిశీలన చేయించామని ఆమె తెలిపారు. ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రేణుక చౌహాన్ హెచ్చరించారు.

## జోరందుకున్న వర్షం..

**జోరుగా సాగుతున్న వ్యవసాయ పనులు..**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వ్యవసాయ పనులకు కొత్త ఊపునిచ్చాయి అని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఈ వర్షాల కారణంగా కొన్ని గ్రామాల్లో వరి నాట్లు ఇప్పటికే ప్రారంభం కాగా, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు నాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. చెరువులు, ప్రాజెక్టుల కింద ఉన్న పొలాల్లో రైతులు దుక్కులు దున్నుతూ, సాగుకు అనువుగా భూమిని తయారు చేసుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 27 వేల ఎకరాల్లో వరి సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వానలు రైతన్నలకు ఆనందాన్ని కలిగించాయి.

## ఘనంగా ప్రపంచ మెకానిక్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



కామారెడ్డి జిల్లా లోని సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడ ఎక్స్ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర మోటార్స్ (టు వీలర్ షోరూం) ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించరు. ఈ వేడుకలో భాగంగా శ్రీ వెంకటేశ్వర మోటార్స్ ప్రోప్రైటర్లు రమేష్, రాంకిషన్ మాట్లాడుతూ..మెకానిక్‌లకు శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగిందని వారు తెలిపారు. సమాజంలో మెకానిక్‌లు అందించే సేవలను కొనియాడారు. అనంతరం, కేక్ కట్ చేసి ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో మెకానిక్ శ్రీనివాస్, ఫయాజ్, రోహిత్, అబ్దుల్ రహీం, సూపర్వైజర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం..

**ముఖ్య అతిధి మల్లికార్జున ఖర్గే**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామ ప్రజలకు ఛలో హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఎల్బీ స్టేడియం నందు సాయంత్రం 3 గంటలకు ఉంటుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## బాన్సువాడలో రిటైర్డ్ ఎస్సై అబ్దుల్ కరీం మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మిస్రి గల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఖాదర్ తండ్రి రిటైర్డ్ ఎస్. ఐ.అబ్దుల్ కరీం అనారోగ్యం కారణంగా గురువారం నాడుఉదయం కన్ను మూశారు .వారి స్వ గృహంలో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ జిల్లా కాప్షన్ అలి బిన్ అబ్దుల్ల , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలిక్ , మాజీ ఎంపిపి ఎజాజ్ , వహబ్ , ఇలియాస్ అలీ, గౌస్, దావూద్, షోయెబ్, తదితరులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
04-07-2025


# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు చావాదుర్గాభవాని డిమాండ్.

ట్రైమ్స్ అఫ్ వార్త చింతకాని



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనిపిఆర్సీ నివేదికను తెప్పించుకొని 01-జులై- 2023 నుండి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ,డిఎ లను విడుదల చేయాలని పదోన్నతులు, బదిలీలు చేపట్టాలనిరాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్ చేశారు. గురువారం మండల కమిటీ ఆధ్వర్యాన సభ్యత్వ నమోదు క్యాంపైన్ మండలంలో విస్తృతంగా నిర్వహించారు. మండలంలోని రామకృష్ణాపురం, పందిళ్ళపల్లి, నాగులవంచ, పాతర్లపాడు, చినమండవ,నామవరం, బస్వాపురం, చింతకాని, పొద్దుటూరు , కొదుమూరు, వందనం, లచ్చగూడెం, కోమట్లగూడెం, నాగిలిగొండ తదితర గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని హామీలు నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు.కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కేజీబీవీ ఉపాధ్యాయిని ల సమ్మెకాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని కోరారు. బడ్జెట్ లో విద్యకు 15% శాతం నిధులు కేటాయించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. నమోదు 50 పైబడి విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ఇదేవిధంగా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషిచేయాలని, బాధ్యతగా పనిచేసి విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు. క్యాంపైన్ నందు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడిఎస్వీరమణ,తోటకూరి శ్రీనివాసరావు, ఉదారపు నాగేశ్వరరావు, భాగ్య, ప్రీతమ్, జమలయ్య, అనిల్ , సురేష్,రాజయ్య, పుల్లారావు, శశికుమార్ కృష్ణారావు, పాషా, మహేశ్వర్ , వాసు, ఖాదర్,శ్రీనివాసరావు, శంకర్ రెడ్డి, బిక్షం, వెంకటేశ్వర్లు, కిషన్, పూర్ణచంద్రరావు ,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్లు రాక కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

### పలుమార్లు వార్త కథనాల్లో వచ్చిన పట్టించుకోని అధికారులు పాలకులు

ట్రైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత పది రోజుల నుండి మంచి నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నారని కాలనీ మహిళలు , యువకులు గురువారం కాలి బిందెలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత పది రోజులుగా నీళ్లు రాకపోవడంతో ఆటోలు టాటా ఏసీలలో బోరు ల కాడినుండి నీళ్లు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల నుండి ఇదే సమస్య ఉన్న అధికారులు శాశ్వత పరిష్కారం చేయడం లేదని మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని మరియు బోర్ కాలిపోయిందని ఇలా సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరసనకారులు బొంకురి వీర సోవమ్మ , బొంకురి సునీత, బొంకురి వెంకటమ్మ, ఆకారం ముత్తమ్మ , తడకమల్ల నరసమ్మ, బాలమ్మ, వెంకటమ్మ, బేబీ , వనిత మధు, సురేష్, మనోహర్, సన్నీ, గోపి ,ప్రభు, బన్నీ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కవి గాయకుడికి, పాటకు దక్కిన గౌరవం..

### నిరంతరం ప్రజల సమస్యలపై ఏపూరి కలం, గళం

### సోమన్న నియామకంపై టి డబ్ల్యూ జే ఎఫ్ సంఘ జర్నలిస్టు సభ్యులు హర్షం

ట్రైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలంలోని, టిడబ్ల్యుజేఎఫ్ జర్నలిస్టుల సంఘ సభ్యులు హర్షం ,రాష్ట్ర సాంస్కృతిక సారధి సలహా మండలి సభ్యునిగా తుంగతుర్తి నియోజకవర్గ వాసి ఏపూరి సోమన్న నియమితులు కావడంతో సాంస్కృతిక సారధి రాష్ట్ర చైర్పర్సన్ వెన్నెలకు మరియు సోమన్న ఎన్నికను బలపరిచిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియపరిచారు. వారు ఎన్నో సంవత్సరాల నుండి సాంస్కృతిక సారధిగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరుగుతూ కొన్ని సందర్భాలలో కడుపుని చంపుకొని, నిద్ర ఆహారాలు మానుకొని తెలంగాణ రాష్ట్రం కొరకు ఏ స్వార్ధము లేకుండా ఉద్యమ పాటలతో కవిగా గాయకుడిగా ఉర్రూతలూగించిన ఏకైక వ్యక్తి ఏపూరి సోమన్న అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల జర్నలిస్టులు వెలుగు సైదులు, పోత రాజు వెంకన్న, వంగాల వెంకన్న, ఓరుగంటి సుభాష్,అక్కనపల్లి రాములు, క్రాంతి కుమార్,కిరణ్, ఎస్ కె జానీ, వేణు, అశోక్, గుండగాని జమున, యాకస్వామి,పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ఆందోళన..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసముంటున్న వారి ఇండ్లకు తాళాలు వేయడం సమంజసం కాదని బిజెపి నాయకులు అన్నారు. గురువారం దేశపెట్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో రెవెన్యూ అధికారులు తాళాలు వేసిన విషయమై బిజెపి నాయకులు బాధితులకు అండగా ఉండేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి బాధితుల సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధి పొంది గత ఐదు సంవత్సరాలుగా నివాసం లేకున్నా వారి ఇళ్లకు తాళాలు వేయకపోగా, కేవలం ఐదుగురు ఇండ్లలో నివాసముంటున్న వ్యవసాయ పనులు, ఇతర పనుల నిమిత్తం వెళ్లిన వారి ఇండ్లకు సంబంధిత అధికారులు తాళాలు వేయడం సమంజసం కాదన్నారు.ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ ఇండ్లపై విచారణ చేపట్టాలని సబ్ కలెక్టర్ ను కోరగా ఇండ్లపై తక్షణమే విచారణ చేపడతారని ఆమె బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, మోహన్ రెడ్డి ,బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు తృప్తి ప్రసాద్ ,తదితరులు, పాల్గొన్నారు.

# జుక్కల్‌లో కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ డివిజన్పరిధిలోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటో గ్రఫీశాఖ మంత్రువర్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో గురువారం నాడుభేటీ అయ్యారు. జుక్కల్ నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి గురించి మంత్రి కివివరించి గ్రామాలకుకొత్త రహదారుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలనిఎమ్మెల్యే కోరగా. మంత్రితక్షణమే స్పందించి 32.20కోట్లరూపాయలు మంజూరు చేయడమేగాక, పనులప్రారంభోత్సవానికి మంత్రి ఈనెల7వతేదీన నియోజకవర్గానికి వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ప్రజల పక్షాన మంత్రి కి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాదు తరలి రావాలి

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాదులో శుక్రవారం నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి కార్యకర్తలు తరలిరావాలని వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పిసిసి డెలికేట్ కూనిపూర్ రాజారెడ్డి పేర్కొన్నారు. వర్ని మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు లాల్ బహదూర్ స్టేడియంలో జరగనున్న సన్నాహక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పర్యవేక్షకురాలు మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి వర్ని మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగపూడి గోపాల్, సీనియర్ నాయకులు కలాల్గిరి, అబ్దుల్ బారి, జాకోర పిఏసి ఎస్ మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర ,నిఖిల్, ఏఎంసి డైరెక్టర్ అహ్మద్, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ నారెండ్ల సాయిలు, ఏఎంసి డైరెక్టర్ అహ్మాద్, మాజీ సర్పంచులు శ్రీనగర్ రాజు, నాని బాబు, పీరియానాయక్, డిసిసి డెలికేట్ ప్రవీణ్ గౌడ్, అవేజ్, గఫర్ భాయ్, నగేష్, హనుమంతరావు, సలీం బాయ్, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ పట్టణంలో ప్రారంభమైన హై వే పనులు..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నర్సాపూర్ - బాసర హై వే పనుల్లో భాగంగా బాన్సువాడ మున్సిపల్ పరిధి లోని పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద హై వే అధికారులు పనులు ప్రారంభించారు. తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్ లు గురువారం ఉదయం ఈ పనులను పరిశీలించారు. స్తానిక శాసన సభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి సూచన మేరకు పట్టణం లో నిర్మించే డ్రైనేజ్ కం ఫుట్ పాత్ నమూనాను నిర్మించాలని హై వే అధికారులకు సూచించడం తో గురువారం పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంప్లెక్స్ ముందు డ్రైనేజ్ పూడిక తీసి అడుగు ఎత్తు పెంచాలని,త్వరిత గతిన ఫుట్ పాత్ ను నిర్మించి వాడకం లోకి తేవాలనిప్రజాప్రతినిధులు,నాయకులు హై వే అధికారులను కోరారు.స్తానిక ప్రజలు డ్రైనేజీ ల పైఉన్నఆక్రమణలనుస్వచ్ఛందంగాతొలగించుకోవాలనికోరారు.పట్టణం లోని ప్రధాన రహదారి కి ఇరువైపుల నూతన ఫుట్ పాత్ లను నిర్మించేల చూడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ఎజాజ్, ఖలేక్, హైవేప్రాజెక్ట్మేనేజర్ఆంజనేయులు, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్‌కు అనుమతి లేదు..

### మండల విద్యాధికారి నాగేశ్వరరావు వెల్లడి

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో నూతనంగా ప్రారంభించబడ్డ శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ కు ప్రభుత్వ అనుమతి లేదు అని, మండల విద్యాధికారి నాగేశ్వరరావు ట్రైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ డివిజన్ ప్రతినిధితో వెల్లడించారు. ప్రభుత్వ అనుమతులు చూపకుంటే ఆ పాఠశాలలో సీజ్ చేస్తామని మండల విద్యాధికారి వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ పాఠశాలకు అనుమతి లేదు అంటూ పేర్కొన్నారు.

# ఐనోళ్లకేనా... ఇందిరమ్మ ఇల్లు

### భారీ వర్షానికి కూలిన పూరి గుడిసె

ట్రైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్



లింగంపేట్ మండలం, కొండాపూర్ తండాకు చెందిన మంజ మంగ్లు మరియు మంజ మోన్ సింగ్ అనే ఇద్దరు రైతుల, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తన గుడిసె పూర్తిగా కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఘటనతో తన కుటుంబం నిలువ నీడ కోల్పోయి రోడ్డున పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తన పరిస్థితిని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, తనకు 'ఇందిరమ్మ ఇల్లు' పథకం కింద పక్కా గృహాన్ని వెంటనే మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

# బాన్సువాడ రూరల్ సిఐ బదిలీ..

### డిజిపి కార్యాలయానికి అటాచ్..

### ఆయన స్థానంలో కామారెడ్డి నుంచి సిఐగా తిరుపతయ్య

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వాడ రూరల్ సీఐ రాజేష్ బదిలీ అయ్యారు. ఆయనను డిజిపి కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన స్థానంలో కామారెడ్డి నుంచి బాన్స్వాడ రూరల్ సిఐగా తిరుపతయ్య పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. బాన్సువాడ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికొంతమంది సిఐలపై, ఎస్సై లపై వేటుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
04-07-2025



# ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు పట్ల కాలనీవాసుల హర్షం

## అధికారులను సన్మానించిన వాసులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పీఎస్ఆర్ బీడి వర్కర్స్ కాలనీలో ప్లాట్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు తొలగించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ఇళ్లు నిర్మించుకునే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాసులు ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా స్పందన లేదు. ఇటీవల ఇందిరమ్మ హౌసింగ్ నిర్మాణానికి భూమిపూజ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సింగ్ వన్, సబ్‌కలెక్టర్ కిరణ్ మయి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించారు. ఆ సందర్భంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అధికారులు గురువారం ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించారు. ఈ సందర్భంగా



కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, గురువారం సాయంత్రం ఎమ్మెల్యే పోచారంను, సబ్‌కలెక్టర్ కిరణ్ మయిని, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజును కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పత్తి శ్రీకాంత్, ఉప్పరి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్న పోలీసులు....

## సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ చౌరస్తాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక లారీని గురువారం ఉదయం ఎడపల్లి ఎస్.ఐ.వంశీ కృష్ణ రెడ్డి తమ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసక లారిని పట్టుకున్నారు.ఎస్.ఐ.వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బోధన్ మండలం కొప్పర్గ గ్రామం మంజీర నది నుండి అక్రమంగా ఇసుకను లారీలో ఎడపల్లి మండలం మీదుగా నిజామాబాద్ కు తరలిస్తున్నారని అయన తెలిపారు.ఈ మేరకు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తమ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇసక లారిని పట్టుకున్నారు.ఇసుకకు సంబంధించిన "వే" బిల్లులు అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసక లారిని ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి ఓనరు అజిజ్ డ్రైవర్ సిరాజ్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# రాష్ట్రస్థాయి అబాకస్‌లో విజయ్ విద్యార్థుల ప్రతిభ

## హర్షిక, సహస్రకు రాష్ట్రస్థాయి అవార్డులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో విజయ్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో అబాకస్ లెవెల్ - 2, బ్రెయిన్ జిమ్, మెంటల్ అర్థమెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొనగా అందులో విజయ్ హై స్కూల్ కు చెందిన 3వ తరగతి చదువుతున్న టి. హర్షిక అబాకస్ లెవెల్ - 2 లో పాల్గొని ద్వితీయ స్థానం సాధించగా 4వ తరగతి చదువుతున్న టీ. సహస్ర అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా విజయ్ విద్యా సంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరెస్పాండెంట్ వి. ప్రభాదేవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



# ఆక్రమిత భూములు స్వాధీనం

## ముగ్గురిపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని ఐలతాండ గురువారం అటవీ భూముల ఆక్రమణలపై ఫారెస్ట్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. సెక్షన్ పరిధిలోని శివారులో 8 ఎకరాల అటవీ భూములను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని కందకాలు తవ్వించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారిని హేమచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అటవీ భూములను ఆక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అటవీ భూమిని ఆక్రమించిన ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ సునీత, ఎఫ్ ఎస్ ఓ సుల్తానా, డిర్.ఓ అరుణ, ఎఫ్ బి ఓ జోయల్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

# లచ్చగూడెంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గురువారం రోజున సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర లచ్చగూడెం గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం నానో యూరియా వాడటం వలన తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారి బి రాము, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు , ఫర్టిలైజర్ డీలర్స్ పున్నం రాజు, మంద గోపాల్ , రైతులు తన్నీరు నాగభూషణం , బోళ్ల నాగేశ్వరావు ,పోట్ల సీతయ్య, దమ్మాలపాటి భూషయ్య,ఎండపల్లి జనార్ధన్ పాల్గొనడం జరిగింది.



# నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

## రామచంద్ర రావుకు రాముని జ్ఞాపిక, భవద్గీత అందజేత

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, కోటపల్లి మాజీ అధ్యక్షుడు మంత్రి రామయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నూతనంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ రామచంద్రరావు ను తన నివాసంలో గురువారం జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, కోటపల్లి మండల మాజీ అధ్యక్షుడు మంత్రి రామయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అయోధ్య రామయ్య జ్ఞాపికను, భగవద్గీతను అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగవద్గీత లోని రాజనీతిని అనుసరిస్తూ, అయోధ్యలో రాముడు పరిపాలించినట్టు రాష్ట్రంలో సైతం రామచంద్ర రావు అధ్యక్షతన తెలంగాణలో రామరాజ్యం వచ్చేలా కృషి చేయాలని, ప్రజా పాలన రావాలని వారు ఆకాంక్షించారు.

# యుద్ధ ప్రాతిపదికన మంచినీటి పైపులు మరమ్మత్తు

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామంలో నీటి ట్యాంకు నుంచి ఇండ్లకు వచ్చే పైపు పగలటం వలన గ్రామస్తులకు మంచినీటి సరఫరాలు ఇబ్బందులు అవుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ కార్యదర్శి బి . చిరంజీవి వెంటనే స్పందించి, ఆగు మేఘాల మీద మరమ్మతులు పనిచేసే నీటిని ఇళ్ళకు విడుదల చేసినారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇతరులు సహాయ సహకారాలు అందించారు. వెంటనే మరమ్మత్ పనులు చేయించిన గ్రామ కార్యదర్శిని పలువురు అభినందించారు.



# వీరభద్రం చిత్రపటానికి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పాతర్లపాడు గ్రామానికి చెందిన ఓబీనబోయిన వీరభద్రం దశా దిశ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుపల్లి భాస్కర్, మన తెలంగాణ విలేకరి నందు, కాటబత్తిని వీరబాబు, రాంబాబు, షేక్ ఖసిం తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ సన్మానించిన తెలుగుదేశం పార్టీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



గురువారం చింతకాని మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రెడ్డిని చింతకాని తెలుగుదేశం మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మండల ఉపాధ్యక్షులు నమ్మక రామారావు ,కార్యనిర్వాహ కార్యదర్శి కూచిపూడి సుధాకర్, కోశాధికారి మల్లెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గంట సత్యనారాయణ , లచ్చగూడెం గ్రామ అధ్యక్షులు గురజాల మాధవరావు, టిడిపి క్రియాశీలక సభ్యులు కూచిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన టి కరుణాకర్ రెడ్డిని చింతకాని మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , గురజాల హనుమంతరావు , నన్నక కోటయ్య , మంకెన రమేష్ , వంకాయలపాటి సత్యనారాయణ , గడ్డం శ్రీనివాసరావు , కొల్లి బాబు, పరస గాని ఏడుకొండలు కొండలు తదితరులు పాల్గొన్నారు



# తీగజాతి కూరగాయల పెంపకానికి ప్రోత్సాహకం..



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

తీగజాతి కూరగాయల పెంపకానికి ఉద్యానవన శాఖ రైతులకు ఆర్థిక సహాయం చేస్తుంది. ఇందులో భాగంగా గురువారం సాలూర మండలంలోని హున్సా గ్రామంలో తీగ జాతీ పంటల సాగు కోసం చెక్కులు పంపిణి చేశారు.హుంస గ్రామంలో ఆరుగురు రైతులకు,మంధర్నా లో ఇద్దరు రైతులకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఒక్కొక్క రైతుకు ఇరవై ఐదు వేల రూపాయాల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ ,ఉపాధ్యక్షుడు వసంత్, డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, పద్మారెడ్డి, ఖాజాపూర్ అశోక్ ,సోక్కం రవి, శంకర్, హార్టికల్చర్ అధికారి వాయిద్, వ్యవసాయ శాఖ ఏవో శ్వేత ,ఏఈఓ శ్రావణి రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నేరడ గ్రామ నూతన కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నేరడ గ్రామ నూతన కమిటీ ఎన్నిక మంద కృష్ణ మాదిగ ఆదేశం మేరకు చింతకాని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా కోట శంకర్ మాదిగ,ఉపాధ్యక్షుడిగా గుండెపోగు నరేష్ ,ప్రధాన కార్యదర్శిగా పెరిక ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా అన్న పోగు సురేష్, ప్రచార కార్యదర్శిగా కనకపురి సురేష్, కనకపుడి శివ కృష్ణ, ఏసు పోగు శంకర్, కోట నాగేశ్వరరావు, పెరిక సతీష్, కానకప్పుడు భాస్కర్ ,మోలుగు శంకర్రావు, కిన్నెర నాగయ్య ,కనకపుడి శంకర్ కోట గాంధీ ,మోజోబు శంకర్ ,కిన్నెర నాగయ్య, కనకపుడి శంకర్, కోట ముత్తయ్య, కనకపుడి మహేష్, పెరిక నరేష్ (నందు), కోట నరేష్, కోట రవి, మోలుగు శివ నాగరాజు, నారపోగు లక్ష్మణరావు ,గౌరవ సలహాదారులుగా కోటా హుస్సేన్, పెరక గోవిందరావు, కనకపుడి నాగయ్య (ఆటో) ,కనకపుడి మధు గ్రామ కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.

# నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం, మాజీ ముఖ్యమంత్రి రోషయ్య విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ హైదరాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ జోయల్ డేవిస్ ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయమార్గాల్లో వెళ్లాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి రోషయ్య విగ్రహం ఓల్డ్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద ఆవిష్కరించనున్నారు.సెక్రటేరియట్ నుంచి ఓల్డ్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ వైపు వచ్చే వాహనాలను అనుమతించరు, రవీంద్రభారతి వైపు మళ్లిస్తారు. రవీంధ్రభారతి వైపు నుంచి వచ్చే వాహనాలను ఓల్డ్ సైఫాబాద్ పిఎస్ వైపు అనుమతించరు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు. నిరంకారి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలను రవీంధ్రభారితి మీదుగా హెచ్‌డిఎఫ్‌సి వద్ద డైవర్ట్ చేసి ఇక్బాల్ మినార్, ఓల్డ్ బ్రిడ్జి లకిడికాపూల్ వైపు మళ్లిస్తారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 04-07-2025


# నేడే హైదరాబాదులో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన భారీ సభ

**విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు స్వచ్ఛందంగా తరలి వెళ్లాలి**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



రాజ్యాంగ సంరక్షణ కోసం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కరిగే అధ్యక్షతన ఎల్బీనగర్ స్టేడియంలో శుక్రవారం మూడు గంటలకు నిర్వహించే సభకు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు అధ్యక్షులు గ్రామ కమిటీలు వార్డ్ కమిటీలు కమిటీలు వివిధ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## సన్మానంలో మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీ.కరుణాకర్ రెడ్డి గారిని చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా ఆత్మ అడ్వైజర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,మధిర నియోజకవర్గ గాంధీపదం కన్వీనర్,పాసగుల కోటేశ్వరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప, మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తడికమళ్ళ.రమేష్, మండల సేవదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి శేషగిరిరావు, ఇటుకరాళ్ల లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల బీజేపీ నాయకులు

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ని చింతకాని మండల భారతీయ జనతా పార్టీ తరఫున మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండా గోపి , ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య , సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, అనగాని రామారావు , కుందాం అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, పర్సగాని ఎల్లయ్య , కొండా వెంకన్న , యువమోర్చ మండల అధ్యక్షులు సతేనపల్లి గోపి , నాయకులు చింతాల తాతారావు ,పులి ప్రవీణ్ , పంది నితీష్ , వలనుకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

### ఘనంగా కాంగ్రెస్ భీష్మ పితామహుడు

# శకలం శ్రీనివాస్ రావు వర్ధంతి

**ఉమ్మడి నల్లగొండ జిల్లాను కమ్యూనిస్టుల కదంభ హస్తాల నుండి కాంగ్రెస్ కంచుకోటగా మార్చిన చకిలం**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఒకనాడు ఉమ్మడి నల్గొండ జిల్లా ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు కంచు కోటగా ఉండేది. అటువంటి కంచుకోటలో ఛేదించి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలను గెలుచుకొని కాంగ్రెస్ కు కంచుకోటగా మార్చిన మహానుభావుడు సర్దార్ చకిలం శ్రీనివాసరావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీ వస్తా గత రాష్ట్రస్థాయి పరిశీలకుడు ప్రమోద్ కుమార్ కొనియాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సర్దార్ చకిలం శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన 28వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉభయ కమ్యూనిస్టుల ప్రభావం ఉండేదని ఆయన వివరించారు. అటువంటి తరుణాన సర్దార్ శ్రీనివాసరావు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ పునాదులను వేయడమే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ మెజార్టీ స్థానాలలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటారు. నాటి రోజుల్లో చెక్కులమ్ శ్రీనివాసరావు కాంగ్రెస్ కార్యకర్తలో కల్పించిన స్ఫూర్తి ధైర్యంతో ప్రతి నియోజకవర్గంలో నేరుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ పూర్ సిద్ధమైనదని, అంతిమంగా విజయాల బాట నేటికీ కొనసాగిస్తుందని ఆయన గుర్తు చేశారు. నాటి రోజుల్లో చిక్యం శ్రీనివాసరావు ప్రతి కార్యకర్తగా సర్దార్ గా పిలుచుకునే వారని ఆ సర్దార్ చేసిన కృషి వల్లనే ఈరోజు నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎన్ని అవాంతరాలు ఎదురైన క్యాడర్ లో ధైర్యం నింపిన మహనీయుడు సర్దార్ చక్రం శ్రీనివాసరావు అని కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు పళ్ళు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా ఉండడానికి నిదర్శనం**

**కాంగ్రెస్ సంస్థాగత రాష్ట్ర స్థాయి పరిశీలికుడు**

**పో త్నక్ ప్రమోద్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఈరోజు పట్టణ సేవాదళ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో



మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు గారి 28వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత రాష్ట్రస్థాయి పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పండ్ల పంపిణీ చేయడం జరిగింది జరిగింది ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత రాష్ట్రస్థాయి పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో కమ్యూనిస్టుల భౌతిక దాడులను ఎదురండి నిలబడి కాంగ్రెస్ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి కార్యకర్తలకు గుండెలలో ధైర్యమును నింపి కమ్యూనిస్టుల కంచుకోటలను చీల్చి నలగొండ జిల్లాను కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా మార్చిన మహనీయుడు సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి కమ్యూనిస్టుల ఆగడాలను అడ్డగించి కాంగ్రెస్ పార్టీని ఈ జిల్లాలో బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు శ్రీ సర్దార్ చక్రం శ్రీనివాస్ రావు వారి స్ఫూర్తితో వారి ధైర్యంతో కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ శ్రీమతి ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు నల్లగొండ జిల్లా ప్రజలలో ఆనాటి యువకులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను రాజకీయంగా చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించి ఎంతోమంది పేద కార్యకర్తలను ఈరోజు కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం చేసే స్థాయిలో నిలిపిన నాయకుడు సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు స్ఫూర్తితో నేడు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడం కోసమే కార్యకర్తలందరూ చక్కిలం శ్రీనివాసరావు ఆశయాలను అనుగుణంగా పనిచేసి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్, కైరంకొండ వెంకటేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండ లాలరాజ్, నాకోటి రాము గ్యాస్ చిన్న సోమ రవీందర్ రెడ్డి, డాకురి ప్రకాష్, షాదీ ఖానా చైర్మన్ ఎజాస్, ఫసియుద్దీన్ సిరాజ్ గుమ్మిడి రమేష్, చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశం, దాసరి మధు, రషీద్ , నాయిని వెంకటేష్, లచ్చి రామ్ నాయక్, రామచంద్రనాయక్ ,తాడూరి ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది

# కెసిఆర్ అసెంబ్లీకి రావాలి

**ఆర్ఆర్ఆర్‌పై ప్రధాని మోడీని, కేంద్రమంత్రి గడ్కరీని కలుస్తా**

మొదటి పేజీ తరువాయి)..

ఆయన అన్నా రు. గురువారం ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బి కార్యాలయం లో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రాఫిక్ రద్దీగా ఉన్న రోడ్లను గుర్తించి ప్రాధాన్యత క్రమంలోనే హ్యామ్ మోడల్‌లో రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన ట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. సిఎంతో చర్చ జరిపి ఈ నెలాఖరు వరకు 15 ప్యాకేజీల వరకు సెప్టెంబర్‌లో పనులు మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్ రోడ్లు వేశారని, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే రూ.6వేల 500 కోట్లను రోడ్ల కోసం విడుదల చేశామని ఆయన తెలిపారు. రూ. 15వందల కోట్లతో అప్రోచ్ రోడ్లు లేకుండా గ్రామాలకు లింక్ బ్రిడ్జిలను గత ప్రభుత్వం కట్టిందని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రూ. 350 కోట్లతో అప్రోచ్ రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. సింగిల్ రోడ్లను సైతం పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

**వచ్చే ఎన్నికల నాటికి పెండింగ్ రోడ్లు, హ్యామ్ రోడ్ల పూర్తి**

వచ్చే ఎన్నికల నాటికి పెండింగ్ రోడ్లు, హ్యామ్ రోడ్లను పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి సలహా తీసుకొని త్వరలో టెండర్‌లను పిలుస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హ్యామ్‌రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామని, సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని ఆయన వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. 40:60 శాతం ప్రకారం హ్యామ్ రోడ్లు ఎన్‌హెచ్‌ఏ మోడల్‌లో అందుబాటులోకి రాబోతున్నాయని, హ్యామ్ రోడ్లలో టోల్ ప్రసక్తి లేదని కేవలం రెండు రూట్‌లలో మాత్రమే టోల్ ప్రపోజల్ ఉందని కోమటిరెడ్డి తెలిపారు. హ్యామ్ పద్ధతిలో రోడ్ల నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని, నాలుగు లైన్ల రోడ్లను 6 లైన్లుగా మార్చడం వల్ల ప్రక్రియ ఆలస్యం అవుతోందని కోమటిరెడ్డి పేర్కొన్నారు.



రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందే వారి సంఖ్య ప్రపంచంలోనే ఇండియా మొదటిదని అందులో తెలుగు రాష్ట్రాలు సైతం మొదటి స్థానాల్లో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. విజయవాడ రూట్‌లో యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్‌లను గుర్తించామని అక్కడ పనులను చేపట్టామని ఆయన తెలిపారు. కెసిఆర్ కాంట్రాక్టర్లకు రూ. 3,400 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి వెళ్లిపోయారని గడిచిన ఐదేళ్లుగా ఒక్క రోడ్డు కూడా వేయలేదని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ట్రిపుల్‌ఆర్‌పై నితిక్ గడ్కరీ, ప్రధాన మంత్రిని కలుస్తానని ట్రిపుల్ ఆర్ కోసం 96 శాతం భూమిని సేకరించామని, టెండర్లు పిలుస్తామని మంత్రి పేర్కొన్నారు. సదరన్ పార్ట్ ట్రిపుల్ ఆర్ ప్రాసెస్ త్వరలోనే మొదలు పెడతామని, రీజనల్ రింగ్‌రోడ్డును మూడేళ్లలో పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఆరు లైన్ల రోడ్డు కోసం త్వరలో కేబినెట్ ఆమోదం లభిస్తుందన్నారు. టెండర్ ప్రక్రియ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఓఆర్‌ఆర్ నిర్మాణం రాజశేఖర్ రెడ్డి హయాంలో పూర్తి అయ్యిందని, ఆర్‌ఆర్‌ఆర్‌తో హైదరాబాద్ రూపురేఖలే మారిపోతాయని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు, ఈఎన్సీ జయ భారతి, సీఈలు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి పలువురు ఎస్‌ఈలు, ఈఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల సావిడకి ఇన్వెర్టర్ బ్యాటరీ అందజేత.




టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహరం(పీర్ల)పండుగ సందర్భంగా గ్రామ మత్స్య శాఖ సంఘం వారిచే 11 వేల రూపాయలతో ఇన్వెర్టర్ బ్యాటరీని కరెంటు కొరకు పీర్ల సావిడకి పీర్ల పండగ ముజావర్లు షేక్ మదర్ సాహెబ్ ,షేక్ బాబు షేక్ హుస్సేన్, షేక్ బ్రహ్మంలకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, మట్టా చిన్నకృష్ణ, పెద్ద వెంకయ్య ,పులిపాటి వెంకన్న, మట్టా ఆదినారాయణ ,పొట్లపల్లి కోటయ్య, మట్టా సీతారాములు, మట్టా ప్రసాద్, మట్టా రవి ,మట్టా వెంకట్రారావు, మట్టా నరేష్, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## 'భారత్ ఫ్యూచర్ సిటీ'

మొదటి పేజీ తరువాయి)..

ఈ విధాన రూప కల్పనలో పారిశ్రామిక దిగ్గజాలను భాగస్వాముల్ని చేశామన్నారు. పరిశ్రమలకు వేగంగా, పారదర్శకం గా అనుమతులు మంజూరు చేసేలా టీజీఐపాసను ఏఐతో అనుసంధానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో పెట్టుబడు లు పెట్టాలని జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. తమది నిబంధనల పేరిట వేధించే ప్రభుత్వం కాదని, భుజం తట్టి ప్రోత్సహించే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమని చెప్పారు. కొత్తగా ప్రారంభించిన మలబార్ యూనిట్.. తెలంగాణను తయారీ రంగ హబ్‌గా తీర్చిదిద్దడంలో దిక్సూచిగా ఉంటుంద న్నారు. మలబార్ సంస్థ ఫర్నిచర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. తెలంగా ణ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చేందుకు చేతులు కలపాలని కోరారు. 2023-24లో తెలంగాణ తయారీ రంగ ఎగుమతులు రూ.1.2 లక్షల కోట్లకు చేరినట్లు వెల్లడించారు. ఏకగవాక్ష విధానంలో టీజీఐపాస్ ద్వారా 4200 యూనిట్లకు అనుమతులు ఇచ్చామని, ఇందులో 98 యూ నిట్లకు 15 రోజుల్లోనే అనుమతులు ఇచ్చామని చెప్పారు.



# అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి)..

చేశారు. దీంతో త్వరలో అధికారిక ఉత్తర్వులు వెల్లడి కానున్నాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది అంగన్‌వాడీ హెల్పర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కేవలం వయస్సు కారణంగా తాము టీచర్లుగా ప్రమోషన్ కోల్పోతున్నామని బాధపడిన తమకు సీతక్క న్యాయం చేశారని తెలిపారు. అంగన్‌వాడీల బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అంగన్‌వాడీల బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. చిన్నారుల్లో పోషకాహారాన్ని మెరుగపరిచేందుకు మహిళా స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, పోషకాహార మిషన్, ఉద్యోగ ఖాళీల భర్తీ, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సిఈఓ దివ్యా దేవ రాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సృజన, తెలంగాణ ఫుడ్స్ ఎండి కె. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా కోటి ఆదాయం : ఆర్టీసీ**

అద్దె బస్సుల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు రూ.కోటి ఆర్జించాయి. ఇప్పటి వరకు 150 బస్సులను ఆర్టీసీకి మహిళా సంఘాలు అద్దె ప్రాతిపదికన అప్పగించాయి. ఒక్కో బస్సుకు ఆర్టీసీ నెలకు రూ.70 వేలు చెల్లిస్తోంది. నెలకు మహిళా సంఘాలు కోటి అందుకోనున్నాయి. దీనికి సంబంధించి మొదటి నెల పేమెంట్‌ను ఆర్టీసీ మహిళా సంఘాలకు చెల్లించింది. దీనికి సంబంధించిన చెక్కును ఆర్టీసీ యాజమాన్యం నుంచి సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కతో భేటీ అయిన దివ్యా దేవరాజన్ సెర్ప్ సిబ్బంది మంత్రి సీతక్కకు మిఠాయిలు తినిపించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఆర్టీసీలో మహిళా సంఘాలకు అద్దె బస్సులకు అవకాశం కల్పించి నెలకు కోటి ఆదాయాన్ని ఆర్జించేలా సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీతక్క ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాభవన్‌లో ఈనెల 5న ప్రజాభవన్‌లో జరిగే ఆర్టీసీ బస్సు ఓనర్లుగా ఉన్న మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999